మీకు చెప్ప బోయే, నాకు జరిగిన 'పరాభవాన్ని' తలుచుకుంటే ఒక్కొక్కప్పుడు నవ్వాలో, ఏడవాలో కూడా తెలియదు.

అవి నేను 'ఫోర్త్ ఫారమ్' చదువు కొనేరోజులు. మా అక్కయ్య పెళ్లి సంగతి మా యింట్లో పెద్దసమస్యయైకూర్చొంది. మా నాన్నగారు తిరిగి తిరిగి ఆఖరికి మేనరికమే కుదిర్చేరు. మా బావని నేను ఎప్పుడో చిన్నతనంలో చూచేను. మళ్లీ అతన్ని పెళ్లిలో చూడ్డమే. అందుచేత మా బావ; నేనుకలసిమెలసి మాట్లాడుకోవడం అంతగా లేదు.

పెళ్లిలో మా బావని బాగా చూచేను. అందరినీ ఆకర్షించేది అతనికున్న ఉంగరాల జుట్టే. ఆ ఉంగరాల జుట్టు అందరి

జి. వి. రమణారావు

కంటె నన్ను ఎక్కువగా ఆకర్షించడంలో ఆశ్చర్యం లేదు, అతిశయోక్తి అంతకన్నా లేదు.

అతని ఉంగరాల జుట్టు ఎలాగ వచ్చిందోనని అడగాలని తహతహలాడిపోయేవాణ్ని. కాని పెళ్లయిన కొత్తకదూ! నాకు అతని దగ్గరకు వెళ్లడంఅంటేనే సిగ్గు. ఇంక అతనితో మాట్లాడడం మాట వేరే చెప్పాలా! పోనిలే, మా అక్కయ్యచేత అడిగిద్దామంటే, మా అక్కయ్యకు నాకంటే ఎక్కువ సిగ్గు. ఎలాగ? పెద్ద 'ప్రోబ్లెమ్' వచ్చిపడింది. పోనిలే, ఆ ఉంగరాల జుట్టుకోసం, యింత బెర్రి ఎత్తిపోవడం ఏమిటని ఒక్కొక్కప్పుడు నాలో నేను అనుకున్నా, మనస్సు ఊరుకుంటేగా? ఏదో, అనవసరమైన ఆవేదన పడేది.

అటువంటి ఉంగరాలజుట్టు మనకీ వుంటే ఎంత అందంగా, వుండేదో అనుకొని, తీయనికలలతో నిలువుటద్దంలో చూచుకొనేవాణ్ని. తీరాజూస్తే, జుట్టంతా 'ప్లెయిన్'. ఎక్కడా ముచ్చటకి చూద్దామంటే ఒక వంపు వుండేది కాదు. పైగా జుట్టువంగితేగా! నిట్టనిలువగా నుంచునేది. దానికోసం, నీళ్లు రాసి ఎంతో తంటాలుపడేవాణ్ని.

కాబట్టి, యీ విషయంగురించి తెలిసికోవాలని మంచి పట్టుదలగా వుండేది. కొన్నాళ్లయిన తరువాత సంక్రాంతిపండుగకి, మా బావని రమ్మని, రమ్మని రాయగా, ఆఖరికి వచ్చేడు. ఇంట్లో ఎప్పుడు చూచినా, ఉప్మాలు కాఫీలు వగైరాలు ఎప్పుడూ తయారవుతునే

వాళ్లూ, నేనూ

"ఎగేసి?"

"అంతా చెబుతాలే. తోటలోనే కలుసుకుందాం. వెళ్తాను" అన్నాడు.

"ఎక్కడికి?"

"చెప్పలేను. ఎక్కడికోపోతాను"

"భోజనం?"

"ఏమీ అక్కర్లేదు. వొస్తా" వెళ్ళిపోతున్నాడు.

నాకు ఎంతో జాలివేసింది. ఏం చెయ్యను?

"వొరేయ్ - మూట."

"ఏం?" అంటూ వొచ్చాడు.

"వుండ్రా - నా దగ్గిర డబ్బులున్నయ్ - ఇస్తాను."

"ఒద్దులే. వుండనీ - నాకేం ఆకలిగా లేదు."

"ఊహూ - కాదు" అంటూ ఇంట్లో కొచ్చాను. ఆ నిమిషంలో వాణ్ని చూడగానే నాకు కలిగినంత జాలి ఇదివరకెప్పుడూ కలగలేదు. తీసుకొచ్చి వాడికి అన్నం పెట్టగలిగే స్వతంత్రం ఇంట్లో నాకు లేదు. పెట్టెలో ఆరణాలున్నయ్. తీసి వాడి కిచ్చాను. "ఐతే ఇంటికి మరి వెళ్లవ్?" అన్నాను.

"ఈ జన్మలో" అని డబ్బులు తీసుకుని వెళ్ళిపోయాడు. 'పాపం' అనుకున్నాను.

(సశేషం)

వుండేవి. అవును మరిచిపోయేను, క్రొత్త అల్లుడు వచ్చేడని కాబోలు.

ఈసారి వచ్చినప్పుడు మా బావ నాతో చాలా 'సోషల్'గా మాట్లాడడం మొదలుపెట్టేడు. మంచి అవకాశం దొరికినందుకు నాలో నేను చాలా సంతోషించాను. వెంటనే ఒంటరిగా వుండడం చూచి, "ఏమోయి, బావా! నీకీ ఉంగరాలజుట్టు ఎలాగ వచ్చింది" అని అడిగేశాను, ఎన్నాళ్లనుంచో నా మనస్సును వేధించుకు తింటున్న నా ప్రశ్నని.

"అడగ్గా, అడగ్గా మంచి ప్రశ్న అడిగేవోయి" అని ఒక వెకిలినవ్వు నవ్వేడు.

ఆ నవ్వు వినేసరికి బావ నన్ను 'ఇన్‌సల్ట్' చేస్తున్నాడా అనిపించింది. చుట్టూ చూచేను. ఇంకెవ్వరూ లేరు. మా అక్కయ్య మాత్రం అప్పుడే కాఫీ పట్టుకొని వస్తూంది. అక్కయ్య కొంపతీసి విందేమో అని విచారించా. ఆ!! వింటే విందనుకొని నాలో నేను సర్దుకొన్నాను.

'ఏమిటండోయి! బావ మరుదులు వేళాకోళాలు ఆడుకొంటున్నట్లున్నారు' అంది మా అక్కయ్యారంగా మూతి త్రిప్పుకొంటూ.

"ఆ...! ఏమీలేదూ. మీ తమ్ముడికి ఒక పెద్ద సందేహము వచ్చింది, నాకీ ఉంగరాల జుట్టు ఎలాగ వచ్చిందీయని—దానికి ఏమి చెప్పాలో తెలియక ఆలోచిస్తున్నాను."

"చెబితేఏంపోయిందండీ, ఏదో కుర్రాడు అడుగుతున్నాడాయె!" అని అంది మా అక్కయ్య మాట సాగ తీసుకొంటూ.

మా అక్కయ్య నన్ను "కుర్రవాడన్నందుకు" నాకు చాలా చిన్నతనం అనిపించింది. కాని నాకేసు బావకి 'రికమెండ్' చేసినందుకు కోపాన్ని చంపేసుకొన్నాను.

మా అక్కయ్య వెళ్లినతరువాత చెప్పడం మొదలుపెట్టాడు బావ తన జుట్టు సంగతి. "నేను మొన్న మదరాసు వెళ్ళినప్పుడు మెషీనుచేత చేయించుకొన్నాను. నీకూ కావలిస్తే, నీవు మదరాసు వెళ్ళినప్పుడు చేయించుకోవచ్చు" అన్నాడు.

బావఅన్నమాటలు నాకుచాలా హాస్యాస్పదంగా కనబడ్డాయి. నన్ను వేళాకోళం చేస్తున్నందుకు నేను బాధపడకపోలేదు. నాకు ఉడుకు మోతుతనంకూడా వచ్చింది. కాని అది వెంటనే లోపలికి మింగేసుకొని, "అబద్ధాలు ఆడుతున్నావు బావా! అబద్ధాలు ఆడితే ఆడపిల్లలు పుట్టుతారు, జాగ్రత్త! నేను నీ పెళ్ళినాడే చూసేను, నీ ఉంగరాలజుట్టు." అని దీనంగా బ్రతిమాలేను - ఆ ఉంగరాల జుట్టుమీద నున్న మోజుకొద్దీ.

అయితే చెప్తాను విను అని మొదలుపెట్టేడు. "నాకూ, నీకు లాగే జుట్టు వంగేదికాదు. మొట్టమొదట ఉంగరాలుండేవికావు. ఆఖరికి వెళ్ళి అడిగేశాను, ఒక ఉంగరాల జుట్టుగల మా స్నేహితుడిని, దీనికి "క్లూ" ఏమిటని. కోడిగ్రుడ్ల రసం జుట్టుకి రాస్తే, మరునాటికి జుట్టు ఉంగరాలు తిరిగిపోతాయి. నేను ఈవిధంగా చేస్తేనే నాకు వచ్చాయి."

మంచి సలహా చెప్పినందుకు

ఎప్పుడూ
క్షణమైనా చింతలేదు

అతడు లాక్టోజన్ పాప కావడమే కారణం లాక్టోజన్ పూర్తిగా తల్లిపాల వలెనే వుంటుంది. తేలికగా అరుగుతుంది. శరీరం ఆరోగ్యంగా దృఢంగా వృద్ధి పొందడానికి తగిన సమపాళ్లుగల ఆహారం.

విశ్వసించండి
LACTOGEN
తల్లిపాలు ఇవ్వలేనపుడు

ఉచిత లాక్టోజన్ ఫోల్డర్‌కు ఈ కూపన్ పూర్తిచేసి పంపండి. నెస్లీస్ ప్రొడక్ట్స్ (ఇండియా) లి. పోస్టు బాక్సు 396. కలకత్తా

6

పేరు _____
చిరునామా _____
_____

LG/G/6

పరాభవం

మా బావకి "థేంక్స్" చెప్పి, అక్కడనుంచి వెళ్ళిపోయేను. ఆ రాత్రి ఎవరికీ తెలియకుండ, రెండు కోడి గ్రుడ్లను సంపాదించి, శుభ్రంగా ఆ రసాన్ని తలకి పట్టించి, వెళ్ళి మా డాబాగదిలో పడుకొన్నాను.

తెల్లారయేసరికి, జుట్టంతా అట్ల కట్టేసి, చీమలు పట్టేశాయి. చీమల బాధ భరించలేక, గట్టిగా కేకలు పెట్టేను.

ఇంట్లోఉన్నవాళ్ళంతా గాభరాతో నా దగ్గిరికి పరుగెట్టుకి వచ్చేరు. అసలు సంగతంతా చెప్పేసేను. అందరూ ఆశ్చర్యపోయేరు.

"ఏమిటోయీ! ఊరికినే చెబ్తే, నిజంగా చేసేవు. ఇలాగ చేస్తావంటే నేను చెప్పకోపోదునే" అన్నాడు మా బావ ఆశ్చర్యాన్ని వెల్లడిస్తూ.

బావ నాకు "పరాభవం" చేసేడని విపరీతమైన కోపం వచ్చింది. కాని ఏం చేయగలను? నేను చేయగలది ఒక్కటే! అతనితో ఆ రోజంతా మాట్లాడడం మానేసేను.

ఇంట్లో వున్నవాళ్లంతా మా బావని ఏమీ అనలేక, నామీద మరీ రెండు అక్షింతలు వేసేరు. మా అమ్మమాత్రం నన్ను తలంటికి, లోపలికి తీసికొని వెళ్లిపోయింది. ★

291 మందికి మా పోటి నెం. 23 లో బహుమతులు యివ్వబడినవి. *I* వ బహుమతి: 188 మంది; *II* వ బహుమతి 5 గురు; *III* వ బహుమతి 87 మంది; మరియు *IV* వ బహుమతి 11 మంది. పూర్తి వివరాలు కోరినవారు 4 అణాలు తపాలా బిళ్ళలు పంపవలసినది.

గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం. 628. పోటి నెం. 25.

సీలువేసియున్న మా అఫిషియల్ కీ సాల్యూషన్ ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటింపబడును ప్రథమ బహుమతి ఆల్‌కరెక్టు రు 12,500. రెండవబహుమతి, మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500. మూడవ బహుమతి, మొదటి ఒక లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబర్లు కరెక్టు రు. 2,500 మా కీ సాల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటైనా వుండవచ్చును.

RAISING COMPETITIONS

REF. NO 23 • 97 TO 112-418

106	99	111	102
104	109	97	108
101	112	100	105
107	98	110	103

We hereby certify that the above is the solution is original deposited with us by Raising Competitions No 23 on 23/8/54 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd

V Ramanuja Managing Director

506

ఆఖరు తేది 12-10-54 ఫలితములు 27-10-54

ప్రవేశ రుసుము: ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/-; 14 ఎంట్రీలకు రు 10/-.

సాల్వు చేయవలసిన విధానము:—ఈ చదరములో 119 నుండి 134 వరకు గల అంకెలు నిలువునా అయిమూలలా అడ్డముగా ఎటు కూడినా 506 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకమారే వాడాలి. రూల్సు:—సాదా కాగితము మీద ఎన్ని ఎంట్రీలైనా నిర్ణయించిన సొమ్ముతో పంపినచో అంగీకరింపబడును. ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తన పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారములోని కూపనులో సొమ్ము పంపువారు తన పేరు, అడ్రసు ఇంగ్లీషులో; వ్రాయవలెను "వసూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటీలో మేనేజరు తీర్మానము ఆఖరు చట్టబద్ధమైనది. 0-4-0 స్టాంపులు పంపిన పోస్టులో ఫలితముల లిస్టు పంపబడును. మా ప్రత్యేక రూల్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

SIX OF THE 1ST PRIZE WINNERS IN COMPETITION NO. 22, AMONG OTHERS

THE RAISING COMPETITIONS No. 25, 28 (3), Thandavaraya Gramani St., MADRAS-21.